క్లుప్తంగా

రాంబాబు సేవలు ప్రశంసనీయం



పమిడిముక్కల: ఆర్టీసీలో ఉద్యోగ విరమణ చేసిన దిమ్మెట రాంబాబు సేవలు ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. శ్రీరంగపురం గ్రామంలో ఆదివారం రాత్రి రాంబాబు ఉద్యోగ విరమణకు సంబంధించి అభినందన సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు వృత్తిపట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. అనంతరం రాంబాబు దంపతులను సత్కరించారు.

పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



గుడివాడరూరల్: పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎంపీడీఓ బీవై విష్ణుప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఉద్యోగుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బొమ్ములూరు పంచాయతీ సెక్రటరీ కె.రామ్మోహన్, జిల్లా సంఘ సభ్యురాలిగా నియమితులైన లింగవరం సెక్రటరీ కె.అనూలను సోమవారం మండల పరిషత్ అధికారులు సత్కరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీలు హరికృష్ణ, జనార్ధనరావు, అవ్వమ్మ, కోటయ్య పాల్గొన్నారు.

అన్న సమారాధన

పామర్రు: స్థానిక అంకమ్మ తల్లి ఆలయంలో ఆశ్వీయుజ మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా సోమవారం రేణుకా పరమేశ్వరునికి భక్తుల చేత అన్నాభిషేకం చేశారు. తొలుత పంచామృతాలతో, నవరసాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామికి అన్నంతో అభిషేకం జరిపించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వరదా అప్పారావు, సభ్యులు కోటి పాండురంగారావు, ఊటుకూరి ఉమామహేశ్వరరావు, మేకా అప్పారావు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఖాదర్‌బాబా



పమిడిముక్కల: పమిడిముక్కల శాఖా గ్రంథాలయ అభివృద్ధి కమిటీని సోమవారం ఎంపిక చేసినట్లు గ్రంథాలయాధికారి సాలార్ షరీఫ్ తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా కబళవాయి ఖాదర్‌బాబా, సభ్యులుగా చక్కా మోహనరావు, బంద్రపల్లి యేబు, కోగంటి సుబ్రమణ్యం, రాచూరి శారద, అద్దేపల్లి ఏసోబు, కంచర్ల దుర్గారావు, కాగిత ముత్యాలు, రహీంఖాన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు.

విద్యాభివృద్ధికి కృషి చేయండి

ముదినేపల్లి రూరల్: మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని ముదినేపల్లి క్లస్టర్ చైర్మన్ విజయ్‌కుమార్ అన్నారు. డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికై మండలానికి వచ్చిన 25 మంది నూతన ఉపాధ్యాయులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వీరికి ఏపీటీఎఫ్‌జిల్లా నాయకుడు బేతాళ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు అభినందనలు తెలియజేశారు.

మండవల్లిలో..

మండవల్లి: నూతన ఉపాధ్యాయులు విధి నిర్వహణపై బాధ్యతగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ సురేష్ పేర్కొన్నారు. నూతనంగా జాయిన్ అయిన 10 మంది సెకండ్ గ్రేడ్ టీచర్ల నియామక పత్రాలను సోమవారం ఆయన పరిశీలించారు.

మహిళా సంరక్షణ కార్యదర్శి మృతి

పమిడిముక్కల: కంకిపాడు మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన మహిళా సంరక్షణ కార్యదర్శి కృతివేంటి పద్మావతి(49) అనారోగ్య సమస్యలతో విజయవాడలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారు. 2019లో ఎంఎస్‌కేగా నియమితులై తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు సచివాలయంలో పనిచేశారు. ప్రస్తుతం మండల పరిధిలోని మర్రివాడలో మహిళా సంరక్షణ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్సీ వి.విద్యాసాగర్‌నాయుడు ఎంఎస్‌కే మృతి పట్ల సంతాపం తెలియజేశారు. పమిడిముక్కల సీఐ చిట్టిబాబు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

- నకిలీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్

రాష్ట్రంలో ఏరులై పారుతున్న నకిలీ మద్యంపై జిల్లాలో సోమవారం నిర్వహించిన నిరసన ర్యాలీలో వైఎస్సార్ సీపీ శ్రేణులు కదం తొక్కారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందన్నారు.



మొవ్వలో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



కైకలూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద డీఎన్నార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకుల నిరసన

మొవ్వ: కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మొవ్వలో కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నకిలీ మద్యం విక్రయాలపై భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున మద్యం విధానానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీఐ బి.వరాల రాజులుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కైలే మాట్లాడుతూ అక్రమాలు చేయటంలో, మాట ఇచ్చి మోసం చేయటంలో, వెన్నుపోటు పొవడటంలో, నకిలీ మద్యం తయారు చేయటంలో చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విచ్చలవిడిగా మద్యం దుకాణాలు ఇవ్వటమే కాకుండా ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు ప్రోత్సహించటం, ఎమ్మార్పీ కన్నా ఎక్కువ రేటుకు మద్యం విక్రయిస్తున్నారన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో నకిలీ మద్యం తయారు చేసి ఏ బ్రాండు కావాలంటే ఆ బ్రాండ్ స్టిక్కర్లు వేసి క్యూఆర్ కోడ్‌తో విక్రయించటం దారుణమైన విషయం అన్నారు.

ఎన్ బ్రాండ్ మద్యాన్ని అరికట్టండి

ఇబ్రహీంపట్నంలో ఇటీవల బయట పడిన ఎన్ బ్రాండ్ (నారా చంద్రబాబు బ్రాండ్) మద్యాన్ని అరికట్టాలని కైలే అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. పామర్రులో కూడా ఎన్ బ్రాండ్ మందు తయారవుతుందని, దీనిపై తమ దగ్గర సమాచారం ఉందన్నారు. ప్రభుత్వం పోలీసులు కల్తీ మద్యాన్ని అరికట్టకపోతే ఆ బాధ్యత వైఎస్సార్ సీపీ తీసుకుంటుందన్నారు. కల్తీ మద్యంపై పోరాటం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకుంటామన్నారు.

ర్యాలీకి ఆటంకం కల్గించిన పోలీసులు

శాంతి యుతంగా ర్యాలీ చేస్తున్న తమను అడ్డుకోవటం దారుణమని కైలే అనిల్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులపై పోలీసులు అక్రమ కేసుల పెట్టడం దారుణమన్నారు. తమపై పెట్టిన శ్రద్ధ బెల్ట్ షాపులు అరికట్టం, గ్రామాల్లో నిర్వహిస్తున్న కోడి పందేలు, పేకాట, ఇసుక మాఫియా అరికట్టడం పై పెట్టాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు జొన్నల రామోహన్‌రెడ్డి, రాజులపాటి పార్వతి, పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ముల్‌పూరి హరీష, పార్టీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావు, యలమించి గణేష్‌బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు యారా సాయి ప్రశాంత్, రాష్ట్ర గ్రీవిన్స్ విభాగం సంయుక్త కార్యదర్శి కనగాల హరిబాబు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు తాడిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షుడు పోలిమెట్ల వంశీకృష్ణ, వైఎస్ ఎంపీపీలు ఆరుమళ్ల రమాదేవి, ఆరేపల్లి శ్రీనివాస్, సజ్జా సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



మొవ్వలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కైలే అనిల్‌కుమార్



మొవ్వలో ర్యాలీకి అంతరాయం కల్గిస్తున్న పోలీసులు



మొవ్వలో సీఐకు వినతి పత్రాన్ని ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఏరులై పారుతున్న కల్తీ మద్యం : డీఎన్నార్

కైకలూరులో జోరువాననూ లెక్కచేయకుండా నిరసన

కైకలూరు: రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతుందని, టీడీపీ నేతలు ఆ మద్యం నుంచి వచ్చే డబ్బు మూటలనే చూస్తూ, ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా డబ్బు దండుకుంటున్నారని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, కైకలూరు నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) మండిపడ్డారు. పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నారా వారి నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్న వైనంపై నిరసర కార్యక్రమం కైకలూరులో డీఎన్నార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ రహదారి నుంచి ర్యాలీగా వెళ్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్‌కే.రమేష్‌కు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం డీఎన్నార్ మట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యం కుటీర పరిశ్రమంగా మారిందన్నారు. ప్రతి నాలుగు లిక్కర్ సీసాల్లో ఒకటి నకిలీ ఉందని భావిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రతి బెల్టు దుకాణం వద్ద కార్యకర్తలతో కలసి ఆందోళన చేసి, నకిలీ మద్యాన్ని పరిశీలిస్తామన్నారు. ప్రభుత్వం బెల్టు దుకాణాలను రద్దు చేసే వరకు ఆందోళన చేపడతామన్నారు.



కైకలూరులో ఎక్సైజ్ సీఐ రమేష్‌కు డిమాండ్ పత్రాన్ని అందజేస్తున్న డీఎన్నార్

మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలి

నకిలీ మద్యం తాగు చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డీఎన్నార్ డిమాండ్ చేశారు. మద్యం దుకాణాల తెరిచే సమయాన్ని కుదించాలన్నారు. కూటమి నేతలతో కలిసి ఎక్సైజ్ శాఖ మకిలి అంటించుకోవద్దని హితవు పలికారు. జోరున వర్షం కురుస్తున్నప్పటికీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఎక్సైజ్ కార్యాలయంలో డిమాండ్ పత్రం అందించి బయటకు రావడానికి వర్షర నీటిలో నాయకులు అవస్థలు పడ్డారు. కైకలూరు పట్టణ ఎస్ఐ ఆర్.శ్రీను కొంతమందినే ఎక్సైజ్ కార్యాలయానికి పంపించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధనరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగ కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు, పార్టీ మండవల్లి, ముదినేపల్లి ఎంపీపీలు పెద్దిరెడ్డి రాము, రామిశెట్టి సత్యనారాయణ, మహిళా విభాగ రాష్ట్ర కార్యదర్శి కూసంపూడి కనకదుర్గారాణి, కైకలూరు, మండవల్లి, ముదినేపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాము, బేతపూడి ఏసేబురాజు, బోయిన రామరాజు, వివిధ హోదాల్లో నాయకులు ముంగర కాసులు, బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, రాచూరి రాధా, ఫిర్దోస్ ఖాన్, బుర్ల కిరణ్, కౌంతి వీరముసలయ్య, దున్నా బేబీ, చార్లస్, పాము రవికుమార్, రంగిశెట్టి కొండ, జంపన వీరబాబు,థామస్, పంజా రామారావు, సమయం అంజి, పెంటా అనిల్, లాజర్, మడక శ్రీను, పంజా నాగు, పరసా ఏసురాజు, కరేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

■ భక్తిశ్రద్ధలతో గ్యార్మీ పండగ

గుడ్లవల్లేరు: మండలంలోని లంకాదొడ్డి గ్రామంలో భక్తిశ్రద్ధలతో గ్యార్మీ షరీఫ్ పండగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. కమిటీ సభ్యులు అబ్దుల్లా, షబ్బీర్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. గ్యార్మీ కార్యక్రమాన్ని భారీ జెండాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌసే పాక్ పేరిట అన్నదానం చేశారు.

■ ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ కమిటీ ఏర్పాటు

గుడివాడరూరల్: డిసెంబర్ 16,17,18 తేదీల్లో నిర్వహించనున్న అక్కినేని నాగేశ్వరరావు కళాశాల డైమండ్ జూబ్లీ(వజ్రోత్సవ) వేడుకలను విజయవంతం చేయడానికి నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేఏస్ అప్పారావు సోమవారం తెలిపారు. నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షుడిగా తాను, చైర్మన్‌గా కొల్లి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌గా పర్వతనేని కృష్ణప్రసాద్, కార్యదర్శిగా సూరపనేని శ్రీనివాసరావు, కోశాధికారిగా పునుకొల్లు రాజభూషణరావు, సభ్యులు వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు.

■ దాతల సాయం అభినందనీయం

కలిదిండి(కైకలూరు): పాఠశాల అభివృద్ధికి దాతల సాయం అభినందనీయమని ఆరుతెగళపాడు, వీరపనేని అన్నపూర్ణమ్మ మెమోరియల్ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎ.శ్రీనివాస్ పేర్కొన్నారు. పాఠశాలలో రూ.3,50,000 నిధులతో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కామినేని పట్టాభి అన్న, వదినలు కామినేని వేణుగోపాల చౌదరీ, లక్ష్మీల జ్ఞాపకార్థం నిర్మించిన నాలుగు మరుగుదొడ్లను పట్టాభి సోమవారం ప్రారంభించారు. పాఠశాల పీఎంసీ చైర్మన్ కొండ లక్ష్మణరావు, వైస్ చైర్మన్ తమనాల శిరిషా, ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు, లూయిస్ పాల్గొన్నారు.

■ రోడ్డు సమస్యను పరిష్కరించండి

పెదపారుపూడి: మండలంలోని భూషణగుళ్ల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పెద్ద గుంతలు పడి ప్రమాదభరితంగా మారిందని.. ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామానికి చెందిన సంపంగి శ్రీకాంత్ ప్రజా సమస్యల పరిష్కర వేదికలో సోమవారం డెప్యూటీ తహసీల్దార్ కొడాలి ఏసుపాదానికి అర్జీ అందజేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ వెంటనే అధికారులు స్పందించాలని కోరారు.

■ బాణసంచా దుకాణదారులకు నిబంధనలు తప్పనిసరి

కైకలూరు: బాణసంచా దుకాణదారులు కచ్చితమైన నిబంధనలు పాటించాలని రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారుల బృందం సూచించింది. కైకలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో త్వరలో ఏర్పాటు చేయనున్న బాణసంచా దుకాణాల స్థలాన్ని తహసీల్దారు లతీఫ్‌పాషా, రూరల్ సర్కిల్ సీఐ వి.రవికుమార్, ఫైర్ ఆఫీసర్ క్రాంతికుమార్, టౌన్ ఎస్ఐ ఆర్.శ్రీను సోమవారం పరిశీలించారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలకు తాత్కాలిక విక్రయ దుకాణ లైసెన్సులకు సంబంధించిన దరఖాస్తులను ఏలూరు ఆర్డీఓ కార్యాలయానికి అనుమతులు నిమిత్తం పంపించామని పేర్కొన్నారు.

■ విధుల్లో చేరిన ఉపాధ్యాయులు

కైకలూరు: డీఎస్సీలో కొలువులు సాధించిన గురువులు సోమవారం విధుల్లోకి చేరారు. కైకలూరు మండలంలో ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు కలిపి మొత్తం 78 ఉపాధ్యాయుల ఖాళీలు ఉన్నాయి. వీరిలో ఒక్క కొల్లేటికోట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ- హిందీ ఉపాధ్యాయుడు మినహాయించి 77 మంది విధుల్లో చేరారు.

గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గుడివాడరూరల్: గుండె సంబంధిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుడివాడ ఐఎంఏ అధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఐఎంఏ హాల్లో సీపీఆర్‌పై రోటరీక్లబ్ ఆఫ్ గుడివాడ, గుడివాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ అంకురా హాస్పిటల్ వైద్యులు పట్టణంలోని వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంకురా హాస్పిటల్ వైద్యులు పి.అనురూప, డాక్టర్ వి.నాగరాజులు సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, సెక్రటరీ కిరణ్ బాబు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్లమూడి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం

పామర్రు: పామర్రులో సోమవారం భారీ వర్షం కురిసింది. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వర్షం కురిసింది. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయంగా మారాయి. అరండాల్ పేట, బాపూజీ పేట, చౌదరి పేట, గాంధీ నగరం తదితర ప్రాంతాల్లోని రహదార్లు వర్షం నీటితో నిండిపోయాయి. చల్లపల్లి రోడ్డులో డ్రైయినేజీ సక్రమంగా లేని కారణంగా వర్షం నీరు రహదారిపైకి చేరింది. ప్రయాణికులు వాహనదారులు రాక పోకలకు అవస్థలు పడ్డారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం

ముదినేపల్లి రూరల్: మండలంలో సోమవారం కురిసిన భారీ వర్షంతో రోడ్లు, లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. తెల్లవారు జాము నుంచి 11 గంటలవరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో జనజీవనం స్తంభించింది. ముదినేపల్లి పంచాయితీ పరిధిలో గురజ, బంటుమిల్లి రోడ్లు పూర్తిగా నీటితో నిండిపోయాయి. గురజరోడ్డు గోతుల మయంగా మారడంతో వర్షపు నీటితో కళాశాల, విద్యా సంస్థలకు వెళ్లే విద్యార్థులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు.

అవస్థలు వర్ణనాతీతం

ముదినేపల్లి సెంటర్లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. జాతీయ రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతుండడంతో వర్షపునీరు ఎటూపోయే దారిలేక వాహనదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దుకాణాలముందు రోడ్డు విస్తరణ, డ్రెయిన్ నిర్మాణం కోసం తవ్వకాలు చేసి మూడునెలలు దాటినా పనులు చేపట్టలేదు. దీనితో వ్యాపారులు, వినియోగదారులు పడ్డపాట్లు వర్ణనాతీతంగా మారాయి.



పామర్రు కూడలిలో కురుస్తున్న వర్షం



జలమయమైన ముదినేపల్లిలోని బంటుమిల్లి రోడ్డు

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో బయటకు వివిధ అవసరాలపై వచ్చే ప్రజలు ఇక్కట్లకు గురయ్యారు. తప్పనిసరి పరిస్థితుల్లో వచ్చే వారు జర్కిన్లు, టోపీలను ఆశ్రయించారు.

మండవల్లిలో..

మండవల్లి: మండలంలోని గ్రామాల్లో కురిసిన భారీ వర్షంతో ప్రజలు అవస్థలు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో పాఠశాల విద్యార్థులు స్కూల్స్ వెళ్లడానికి, ఇబ్బందులుపడ్డారు.

కైకలూరులో..

కైకలూరు: కైకలూరు మండలంలో సోమవారం అత్యధికంగా 84.4 మిల్లీమీటర్ల వర్షపాతం పడింది. దీంతో కైకలూరు ఆర్టీసీ బస్టాండ్, మండల పరిషత్ కార్యాలయ ఆవరణ, పామర్రు – దిగమర్రు జాతీయ రహదారిలో పలు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. కలిదిండిలో 26.6, ముదినేపల్లిలో 25.4, మండవల్లి మండలంలో 20.6 మీల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.